ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



వికారాబాద్ - మేడ్చల్

జిల్లాల వార్తలు

5

సోమవారం 24 ఫిబ్రవరి 2025



మన్‌సాన్‌పల్లి వద్ద రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

తాండూరులో రోడ్లన్నీ బాగు చేయిస్తా

» ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దేముల్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): తాండూరు నియోజకవర్గంలోని రోడ్లన్నింటినీ బాగు చేయిస్తానని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. తాండూరు-వికారాబాద్ రోడ్డు అభివృద్ధికి ప్రభుత్వం రూ. 49.78 కోట్లు మంజూరు చేసింది. టెండర్లు పూర్తి కావడంతో ఎమ్మెల్యే ఆదివారం మన్‌సాన్‌పల్లి సమీపంలో యంత్రాలకు పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రోడ్లు బాగు చేయిస్తానని అన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రవిగౌడ్, ఏఎంసీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శోభారాణి, యువ నాయకులు మహిపాల్‌రెడ్డి, ఉప్పరి మల్లేశం, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింహులు, మండల అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్‌కుమార్, డీవై నర్సింహులు, న్యాయవాది ఎల్లారెడ్డి, కోహిర్ రవిశంకర్, రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శ్రీ మల్లికార్జునస్వామి, భ్రమరాంబా దేవి

రేపు వికారాబాద్‌లో అగ్నిగుండాలు

వికారాబాద్, ఫిబ్రవరి 23 : పట్టణంలోని భ్రమరాంబా సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ఉదయం 8 గంటలకు నంది ధ్వజ స్థాపన, గణపతి స్వస్తి పుణ్యాహవాచనం, నాంది సమారాధన, అంకురారోపన, నవగ్రహ మంటపారాధన, కలశ స్థాపన చేసి 68వ యాత్ర మహోత్సవాలను ప్రారంభిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ ముద్ద భక్తవత్సలం తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు అగ్ని గుండ ప్రజల్వనం, స్వామివారి పల్లకీసేవ, 5.30 గంటలకు అగ్ని గుండ మహోత్సవం, సాయంత్రం 4 గంటలకు స్వామి వారి కల్యాణోత్సవం, 6.30 గంటలకు రథోత్సవం నిర్వహి ంచనున్నట్లు తెలిపారు. బుధవారం మహాశివరాత్రి పురస్కరించుకుని ఉదయం 5.30 గంటల నుంచి స్వామి వారికి అఖండ పూజలు కొనసాగుతాయని, రాత్రి 10.30 గంటలకు లింగోద్భవ సమయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.



పతకాలు సాధించిన విద్యార్థులు

అంతర్జాతీయస్థాయి కరాటే పోటీల్లో కీసర విద్యార్థుల ప్రతిభ

కీసర, ఫిబ్రవరి23(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో కీసరకు చెందిన బుడోకాన్ సంస్థ విద్యార్థులు ప్రతిభను చాటారు. ఆదివారం సరూర్‌నగర్ జీహెచ్‌ఎంసీ బాలాయోగి ఇండోర్ స్టేడియంలో అంతర్జాతీయ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కీసరకు చెందిన మాస్టర్ బోడ జంగయ్య పర్యవేక్షణలో 16 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో మనస్వీ, వైష్ణవి, సాయిచరణ్, బ్లాక్‌బెల్ట్ సాధించగా మనోజ్ఞ యెల్లో, హ్రితిక్, హరియాక్ష వైట్ బెల్ట్, లతిక మొదటి స్థానంతో బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను పలువురు అభినందించగా, విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచిన కోచ్ జంగయ్యకు శుభాకంక్షాలు తెలిపారు.

చిగురిస్తున్న ఆశలు!

ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వ నిర్ణయం

ప్రభుత్వ తాజా నిర్ణయంతో లేఅవుట్ చేసి రిజిస్టర్ కాని ప్లాట్లకు ఎట్టకేలకు మోక్షం లభించనుంది. దాదాపు నాలుగేళ్లుగా నిలిచిన రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం కావడంతో సామాన్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయంతో అనధికారిక లే అవుట్లలో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయి ఉంటే మిగతా 90 శాతం ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం ఉంది. దీంతో ఇన్నాళ్లు నిలిచిపోయిన ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు మోక్షం లభించనుంది. అలాగే జిల్లాలో ఫీజులో రాయితీ, చెల్లింపునకు గడువు ఇవ్వడంతో ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ఊపందుకోనుంది. కాగా, మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 1.73 లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రాగా, 20 వేల దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. అలాగే వికారాబాద్ జిల్లాలో 20,909 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు రాగా, 10,089 దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయినట్లు తెలుస్తోంది.



- అనధికారిక లేఅవుట్లలో 10 శాతం రిజిస్టర్డ్ ఉంటే మిగతా 90శాతానికి మార్గం సుగమం
- నాలుగేళ్లుగా తప్పని సామాన్యుల ఎదురుచూపులు
- ఎల్ఆర్ఎస్ ఫీజులో 25% రాయితీ ఇస్తూ ప్రకటన
- 10 రోజుల గడువుతో దరఖాస్తుదారుడికి ఊరట
- నత్తనడకన సాగుతున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ
- మేడ్చల్ జిల్లాలో 1.73 లక్షల దరఖాస్తులు
- వికారాబాద్ జిల్లాలో 20,909 అర్జీలు

వికారాబాద్ జిల్లా ఎల్ఆర్ఎస్ వివరాలు

మున్సిపాలిటీ	దరఖాస్తులు	ఎల్ 1	ఎల్ 2
తాండూరు	12,259	7400	21
వికారాబాద్	4,026	57	114
పరిగి	4,218	2,582	0
కొడంగల్	406	50	140

మేడ్చల్ ప్రతినిధి/తాండూరు, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): హెచ్ఎండీఏ లేఅవుట్లలో ధరలు ఎక్కువగా ఉండటంతో మధ్యతరగతి ప్రజలు, సామాన్యులు జీపీ(అనధికార) లేఅవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేశారు. ఈ క్రమంలో నాలుగేళ్ల క్రితం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనధికార లేఅవుట్లలోని ప్లాట్ల రిజిస్ట్రేషన్లను నిలిపివేసింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఒకసారి డాక్యుమెంట్ అయిన ప్లాట్లకు ఎల్ఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి అసలు రిజిస్ట్రేషనే కాని వాటిని నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో నాలుగేళ్లుగా రిజిస్ట్రేషన్‌లు నిలిచిపోయిన ప్లాట్లకు మోక్షం లభించనుంది. చాలా మంది మధ్య తరగతి ప్రజలు పైసాపైసా కూడబెట్టి జీపీ లే అవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసి అగ్రిమెంట్ చేసుకుని ఉన్నారు. ఏళ్లు గడుస్తున్నా రిజిస్ట్రేషన్ కాకపోవడంతో ఇన్ని రోజులు బిక్కు బిక్కుమంటూ భయాందోళనలకు గురయ్యారు. రూ.లక్షలు ఇచ్చి చేసుకున్న ప్లాట్లకు అగ్రిమెంట్ డేట్ కూడా అయిపోవడంతో ఎటువంటి సమస్యలు ఎదరౌతాయోననే భయందోళనలకు గురయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి

మిగతా 8వ పేజీలో...

ఇంకా ఆదేశాలు రాలేవు

“అనధికార లేఅవుట్లలోని ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి ఆదేశాలు రాలేదు. జీవో విడుదలైంది. జీపీ లే అవుట్లల్లో మొదటి డాక్యుమెంట్లు కాని ప్లాట్లకు సదరు లేఅవుట్‌లో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ జరిగినట్లు ఈసీ ద్వారా నిర్ధారణ చేసుకుని వాటికి రిజిస్ట్రేషన్ చేసే విధంగా ఆదేశాలు వచ్చే అవకాశం ఉంది. రెండు, మూడు రోజుల్లో స్పష్టమైన ఆదేశాలు వచ్చే అవకాశం ఉంది.”

-అశోక్, జిల్లా రిజిస్ట్రార్



నాణ్యతకు తిలోదకాలు!

అధికారుల జేబులు నింపుతున్న సీసీ రోడ్డు పనులు 8

పర్సేంటేజీ ఇస్తేనే ఎంబీ రికార్డు



బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

నేటినుంచి కీసరగుట్టపై మహాశివరాత్రి జాతర

- ఆరురోజుల పాటు స్వామివారికి ప్రత్యేక సేవా కార్యక్రమాలు
- హాజరుకానున్న లక్షలాది మంది భక్తులు .. ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

కీసర, ఫిబ్రవరి23(ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కీసరగుట్టలోని రామలింగేశ్వర స్వామి ఆలయం సర్వంగా సుందరంగా ముస్తాబైంది. ఉత్సవాల్లో భాగంగా నేటి నుంచి ఆరు రోజుల పాటు స్వామివారికి ప్రత్యేక సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. వేద పండితులు గణపతి శర్మ ఆధ్వర్యంలో పూజలతో పాటు, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు రాష్ట్రంలోని ప్రముఖులతో పాటు, లక్షలాది మంది భక్తులు హాజరుకానున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఇబ్బంది కలుగకుండా దర్శనానికి ఐదు లైన్లను ఏర్పాటు చేశారు. అలాగే రద్దీ దృష్ట్యా క్యూలైన్ల పర్యవేక్షణ, భక్తులకు మంచినీటి సరఫరా, ఉపావాస దీక్షలు చేపట్టే భక్తులకు దాతల సహాయంతో పాలు, ఖర్జూర పండ్లు

మిగతా 7వ పేజీలో...



భక్తుల కోసం సిద్ధం చేసిన లడ్డూ ప్రసాదం



భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

అందరి సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేస్తాం. భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. భక్తుల రద్దీకి అనుగుణంగా లడ్డూ ప్రసాదం తయారు చేశాం. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు కానుందన స్వామి వారి దర్శనానికి ఇబ్బంది లేకుండా క్యూలను ఏర్పాటు చేశాం.

-తటాకం నారాయణ శర్మ, ఆలయ చైర్మన్

గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతం

97.06 శాతం విద్యార్థులు హాజరు

» పరీక్ష రాసిన 6,901 మంది

» ముగ్గురు విద్యార్థులకు నో ఎంట్రీ



అనంతగిరిపల్లిలోని టీజీఎస్‌డబ్ల్యుఆర్ఎస్‌జేసీ పరీక్ష కేంద్రం వద్ద హాల్‌టికెట్లు ఉన్నా లోపలికి అనుమతించ లేదంటున్న విద్యార్థులు

వికారాబాద్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గురుకుల పాఠశాలల్లో వివిధ తరగతుల్లో ప్రవేశాల కోసం ఆదివారం జిల్లాలో నిర్వహించిన తెలంగాణ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీజీసీఈటీ)-2025 పరీక్షకు 97.06 శాతం విద్యార్థులు హాజరయ్యారు. 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం జరిగిన ఈ పరీక్షకు జిల్లాలో 7,110 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 6,901 మంది హాజరు కాగా, 209 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలో మొత్తం 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 5వ తరగతిలో ప్రవేశానికి 3880 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 3796 మంది హాజరు కాగా, 84 మంది గైర్హాజరయ్యారు. 6వ తరగతి కోసం 1,204 మంది దరఖాస్తు చేసుకోగా, 1,154 మంది హాజరవగా, 50 మంది గైర్హాజరయ్యారు. 7వ తరగతికి 750 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 720 మంది హాజరుకాగా, 30 మంది గైర్హాజరయ్యారు. 8వ తరగతి ప్రవేశ పరీక్షకు 745 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 721 మంది హాజరవగా, 24 మంది గైర్హాజరయ్యారు. 9వ తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 531 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 510 మంది హాజరు కాగా, 21 మంది గైర్హాజరయ్యారు.

హాల్ టికెట్ ఉన్నా అనుమతి నిరాకరణ

పలువురు విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేసినా ప్రవేశ పరీక్షకు అనుమతించలేదు. ఫలితంగా పరీక్ష రాయకుండానే వెనుదిరిగారు. ఈ ఘటన ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. మోమిన్‌పేట మండలం, సుద్దొడక తండాకు చెందిన రమావత్ మౌనిక గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకుంది. ఆమెకు అనంతగిరిపల్లిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించే ప్రవేశ పరీక్ష రాసేందుకు హాల్ టికెట్ జారీ చేశారు. ఉదయం పరీక్షకు హాజరయ్యేందుకు పరీక్ష కేంద్రానికి వెళ్లిన మౌనికకు పరీక్ష నిర్వాహకులు లోపలికి అనుమతించలేదు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి తగిన అర్హతలు లేకపోతే హాల్‌టికెట్ ఎలా జారీ చేశారని మౌనిక తండ్రి రవీందర్ అధికారులను ప్రశ్నించారు. పరీక్ష రాసేందుకు వచ్చినప్పుడు మీ వివరాలు తమ వద్ద లేవంటూ పరీక్షకు హాజరు కాకుండా అన్యాయం చేశారంటూ ఆరోపించారు. తమకు పంపించిన జాబితాలో మౌనిక వివరాలు లేవంటూ అధికారులు తప్పించుకునే ప్రయత్నం చేశారంటూ వాపోయారు. ఇదిలా ఉంటే, ఇదే కారణంతో మౌనికతో పాటు మరో ఇద్దరు విద్యార్థులను కూడా ప్రవేశ పరీక్షకు కేంద్రం నిర్వాహకులు అనుమతించలేదు. దీంతో చేసేదేమీ లేక ఆ విద్యార్థులు కన్నీటిపర్యంతమై వెనుదిరిగారు.

పోలెపల్లికి తగ్గని భక్తుల రద్దీ

కిక్కిరిసిన ఆలయ పరిసరాలు

దుద్యాల, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మినీ మేడారంగా గుర్తింపు పొందిన పోలెపల్లి ఎల్లమ్మ జాతరకు భక్తుల రద్దీ తగ్గడం లేదు. ఆదివారం సైతం పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు ఎల్లమ్మ తల్లికి బోనాలు, మేకలు, కోళ్లు, పిండివంటలతో ప్రత్యేక నైవేద్యాలు తయారు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. జాతరలో ఆట వస్తువులు, మిఠాయిల దుకాణాల వద్ద సందడి నెలకొంది. ఉత్సవాల్లో తప్పిపోయిన బాలుడిని పోలీసు కంట్రోల్ రూమ్ సిబ్బంది తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా, ఈ నెల 21న సిడె, 22న రథోత్సవం కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చిన విషయం తెలిసిందే.



పోలెపల్లి ఎల్లమ్మ ఆలయంలో బారులు తీరిన భక్తులు



ఫైనల్‌లో తలపడుతున్న భద్రాద్రి- కొత్తగూడెం, రంగారెడ్డి జిల్లా బాలికల జట్లు

అలరించిన కబడ్డీ పోటీలు

- ముగిసిన అంతర్ జిల్లా చాంపియన్‌షిప్ పోటీలు
- బాలికల విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం
- బాలుర విభాగంలో నల్గొండ జట్లు విజేతలు
- ట్రోఫీ అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



రన్నరప్‌గా నిలిచిన రంగారెడ్డి జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్ కుమార్, పక్కన కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): 34వ సబ్ జూనియర్ అంతర్ జిల్లా కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలో ఈ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఫైనల్స్‌కు హాజరైన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సమానమన్నారు. ఈ పోటీల్లో 33 జిల్లాల నుంచి 960 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో భద్రాద్రి కొత్తగూడం జిల్లా జట్టు తొలి స్థానంలో నిలువగా రంగారెడ్డి జిల్లా రన్నరప్‌గా నిలిచింది. కాగా వారికి స్పీకర్ ట్రోఫీ అందజేశారు. బాలుర విభాగంలో నల్గొండ జట్టు విజేతగా నిలవగా నాగర్ కర్నూల్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. క్రికెట్ వలంటీర్స్ టీం సహకారంతో ఈ పోటీలు విజయవంతంగా నిర్వహించినట్లు కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి వినోద్ ముదిరాజ్ తెలిపారు. ఈ వేడుకల్లో కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, జిల్లా కబడ్డీ అధ్యక్షుడు పరుశురాంనాయక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాలే లక్ష్మణ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు క్రీడాకారులు, కోచ్‌లు, యువతి యువకులు పాల్గొన్నారు.

శివాజీ ఆశయ సాధనకు పాటుపడాలి

నందిగామ, ఫిబ్రవరి23(ఆంధ్రజ్యోతి): శివాజీ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, ఛత్రపతి శివాజీ అందరికీ ఆదర్శప్రాయుడని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నందిగామ మండలం చర్ల అంతిరెడ్డిగూడలో బీసీ సంఘం నాయకులు మద్దూరి అశోక్ గౌడ్ సహకారంతో శివాజీ యూత్ నెలకొల్పిన శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే శంకర్ ఆదివారం ఆవిష్కరించారు. యువతకు స్ఫూర్తిదాత ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం శుభపరిణామమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింలు, నర్సింహ, చంద్రశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, అన్వర్, శశి, రఘుగౌడ్, రాజు, వెంకటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర్

సన్మార్గంతోనే దైవానుగ్రహం

ఆమనగల్లు, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): దైవ కార్యక్రమాల్లో ప్రతీ ఒక్కరు పాలు పంచుకోవాలని ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. సన్మార్గంతోనే దైవానుగ్రహం సాధ్యమన్నారు. కడ్తాలలో ఆదివారం ఆయన పర్యటించారు. చల్లంపల్లి శ్రీశివ, సీతారామాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. ధూప, దీప నైవేద్యానికి ప్రతీ నెల రూ.5వేలు ఇస్తానని ప్రకటించి రూ.5వేల చెక్కును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగేవారు ఆనందమయ జీవనాన్ని పొందుతారన్నారు. చల్లంపల్లి గ్రామాభివృద్ధికి తనవంతు తోడ్పాటునందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బి.ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అంజయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, కార్యదర్శులు చంద్రశేఖర్, పవన్‌కుమార్ రెడ్డి, బాల్‌రెడ్డి, ట్రెజరర్ శ్రీనివాస్, మెంబర్లు అశోక్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, శ్రీశైలం, శ్రీరామ్, ప్రేమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కడ్తాలలో పలువురు బాధిత కుటుంబాలను వంశీచంద్ పరామర్శించారు. ఆయనతో గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, యాటనర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, బిక్యానాయక్, బిచ్యానాయక్, మల్లేశ్ గౌడ్, బాల్‌రాజ్, జగన్ తదితరులు ఉన్నారు.



వంశీచంద్‌రెడ్డిని సత్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

ఆటల్లోనూ యువత రాణించాలి



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

యాచారం, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): యువకులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని, క్రికెట్‌పై యువత ఆసక్తి చూపుతున్నారని బీఆర్ఎస్ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి చెప్పారు. ఈనెల 26న శివరాత్రి సందర్భంగా నందివనపర్తిలో మాజీ సర్పంచ్ రాజునాయక్ తన తల్లి రూప్లీ పేరిట నిర్వహిస్తున్న పోటీలనుఆదివారం ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఆటలు యువతలో ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఎంకేఆర్ ఫౌండేషన్ ద్వారా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఉద్యోగార్థులకు శిక్షణ ఇచ్చామని గుర్తుచేశారు. యువత, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కె.రమేష్‌గౌడ్, ప్యాక్స్ చైర్మన్ టి.రాజేందర్‌రెడ్డి, నాయకులు రాజు నాయక్, కె.శ్రీశైలం, జెర్కోని రాజు, గోపాల్ తదితరులు ఉన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

బషీరాబాద్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): జీవన్గి శివరాత్రి జాతర ఉత్సవాల్లో బాగంగా బందోబస్తు ఏర్పాట్లపై బషీరాబాద్ ఎస్ఐ పి.శంకర్ ఆదివారం ఆలయాన్నిసందర్శించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ, గ్రామపెద్దలతో సమావేశమై ఉత్సవాలకు సంబంధించి చర్చించారు. ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో అగ్నిగుండ మహోత్సవం,శివపార్వతుల కల్యాణం, రథోత్సవం, కుస్తీపట్లు, అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతాయని ఎస్ఐకి వివరించారు. అనంతరం ఎస్ఐ కుస్తీపట్లు జరిగే ప్రాంతాన్ని సందర్శించి కమిటీ నిర్వాహకులకు సూచనలు చేశారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ శంకర్

మహా శివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మహా శివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్

SUPER HIT నేడే చూడండి



టికెట్ ధర కేవలం రూ. 150/- మాత్రమే

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.15

SUPER HIT నేడే చూడండి



ASIAN SURESH ENTERTAINMENT LLP

విజయవంతమైన 6వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ASIAN SURESH ENTERTAINMENT LLP

మహా శివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



CINETERIA MEDIA 8106031927/8341689555



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.30,2.30

DEEPA ARTS

విజయవంతమైన 3వ వారం



సింగిల్ స్క్రీన్ టికెట్టు ధర రూ. 150/- మాత్రమే

సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

GEETHA FILM DISTRIBUTORS

మహా శివరాత్రి శుభాకాంక్షలతో
ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



NTR CINEMAS

THEATRES ARE FILLING WITH FULL ATTENDANCE
నేడే చూడండి



విమల్ 70ఎంఎం - బాలానగర్
64 channel Dolby Atmos Enjoy 4k Laser Projection Centrally Air Conditioned

సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

జగదాంబ 70ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

కల్యాణం కమనీయం


కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

తాండూరు, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): శివ స్వాములు నిర్వహించిన శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తాండూరు పట్టణం భావిగి భద్రేశ్వర ఆలయంలో సోమవారం శివ దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో కల్యాణోత్సవం నిర్వహించారు. వేద పండితులు డాక్టర్ మహంతయ్యస్వామి ఆధ్వర్యంలో మంత్రోచ్ఛరణ మధ్యన ఈ వేడుకలు జరిగాయి. కల్యాణానికి ముందు శివపార్వతుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి నిర్వహించిన ఊరేగింపు శోభాయమానంగా కొనసాగింది. కల్యాణోత్సవానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ రేనవేషన్ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్‌కుమార్, వీరశైవ సమాజ పెద్దలు, సభ్యులు, శివదీక్షా సేవా సమితి సభ్యులు, శివస్వాములు హాజరయ్యారు.

ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం


మల్లికార్జున స్వామి కల్యాణంలో విగ్రహాలతో ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అంకుశాపూర్‌లో ఆదివారం యాదవసంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జునస్వామి కల్యాణం ఘనంగా జరిగింది. ఆలయ అవరణలో ప్రత్యేకంగా కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేసి శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబికా అమ్మవారిని ప్రతిష్ఠించారు. ఒగ్గు కళాకారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కల్యాణం జరిపించారు. అనంతరం ఆలయంలోని విగ్రహాలతో ప్రదక్షిణలు చేశారు. అగ్నిగుండాలు, గొలుసు తెంపుట కార్యక్రమాలు భక్తులను అలరించాయి. మాజీ వార్డు సభ్యుడు పిట్టల రాజు, కొత్తకాపు జైపాల్‌రెడ్డి, మేడబోయిన రాజు, బద్దం కార్తీక్‌రెడ్డిలు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


లక్ష్మయ్య జన్మదిన వేడుకల్లో కుటుంబ సభ్యులు

ఘనంగా శతాధిక వృద్ధుడి జన్మదిన వేడుక

పరిగి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): శతాధిక వృద్ధుడి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఎన్కెపల్లికి కెందిన పూడూరు లక్ష్మయ్య(101) భార్య మృతి చెందగా ఆయనకు ఒక కొడుకు ఆరుగురి కూతుళ్లు ఉన్నారు. వీరికి 23మంది మనవళ్ళు, మనవరాళ్ల సంతానం. వీరికి మరో 30మంది మునిమనవరాళ్లు. లక్ష్మయ్య వారసత్వంగా మొత్తం 53మంది కుటుంబ సభ్యులు. వీరందరి సమక్షంలో ఆదివారం 101జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకునాన్నారు.


అనురాగ్ యూనివర్సిటీలో జరిగిన డేటా సమ్మిట్-2025 కార్యక్రమంలో విద్యార్థులు

అనురాగ్‌లో డేటా సైన్స్ సమ్మిట్-2025

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ, వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో ఆదివారం డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో డేటాసైన్స్ సమ్మిట్-2025 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 250మందికి పైగా పరిశ్రమల నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు. టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు డేటా సైన్స్‌లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న టెక్నాలజీ డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌లపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ విజయకుమార్, డేటాసైన్స్ హెచ్‌వోడీ శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

చౌదరిగూడ, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): మండల పరిధి గుంజల్‌పహాడ్‌లో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలను గ్రామస్థులు వైభవోపేతంగా నిర్వహించారు. ఆదివారం ఆంజనేయస్వామి, సీతారామచంద్రస్వామి, శివలింగం, నవగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలకు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు వారివారి ఇష్టదైవాలను కొలవాలని, ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుంటే జీవనం ప్రశాంతంగా సాగుతుందన్నారు. హిందూ ధర్మ పరిరక్షణకు యువత ప్రధానపాత్ర పోషించి సనాతన ధర్మాన్ని పాటించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్, నారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సయ్యద్ హఫీజ్, కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, సింగిల్ విండో వైస్‌చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


ఎలిమినేడులో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కిషన్‌రెడ్డి

కంటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

ఆదిబట్ల, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): కంటి సమస్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఎలిమినేడులో ఆదివారం ఇబ్రహీంపట్నం మాజీ వైస్ ఎంపీపీ వెంకటప్రతాప్‌రెడ్డి సహకారంతో నాయిని వెంకటేశ్వర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'గిఫ్ట్ ఎ స్మైల్' కార్యక్రమం కింద కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని కిషన్‌రెడ్డి ప్రారంభించారు. కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాయిని వెంకటేశ్వర్‌రెడ్డి ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కృపేష్, మాజీ ఎంపీటీసీ భరత్‌రెడ్డి, నాయకులు నర్సింహ, మహేష్, బుగ్గ రాములు, మహేందర్ పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి

బాధితులకు అండగా ఉంటాం

కడ్తాల్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): పేదలు అధైర్య పడొద్దని, అండగా ఉంటామని రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహా రెడ్డి భరోసా ఇచ్చారు. నిరుపేదలకు, బాధితులకు ప్రభుత్వాలు చేయూతనివ్వాలని కోరారు. కడ్తాలలో ఆదివారం లక్ష్మీనర్సింహారెడ్డి పర్యటించారు. కాలనీల్లో తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో మృతిచెందిన కిష్టమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబీకులకు రూ.4,500 సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ చెన్నయ్య, కాశయ్య, జంగయ్య, సురేశ్ ఉన్నారు.

హరహర మహాదేవ..

భూకైలాస్‌లో బ్రహ్మోత్సవాలకు సిద్ధం

- సొరంగమార్గం ద్వారా జ్యోతిర్లింగాల దర్శనం
- నూతనంగా ఏర్పాటైన 18శక్తి పీఠాలు
- నేటి నుంచి 28వ తేదీ వరకు ఉత్సవాలు


ఆలయ ఆవరణలో అమ్మవారి విగ్రహం

తాండూరురూరల్, ఫిబ్రవరి 22, (ఆంధ్రజ్యోతి) వికారాబాద్ జిల్లాలోని తాండూరు మండలం అంతారం తండాలో అద్భుతంగా తీర్చిదిద్దిన భూ కైలాస్ ఆలయం స్వర్గధామంగా విరాజిల్లుతోంది. ఇక్కడి అందాలను వీక్షించేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివస్తుంటారు. భక్తి పారవశ్యంతోపాటు అహ్లాదకరమైన వాతావరణం విశేషంగా ఆకర్షిస్తుంది. అంతారం తండాలోని 10ఎకరాల విస్తీర్ణంలో కోట్ల రూపాయలతో భూకైలాస్ ఆలయాన్ని తండాకు చెందిన కీర్తిశేషులు సేవ్యానాయక్ వంశం జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఆల్ ఇండియా బంజార సంఘం ప్రతినిధులు వాసుపవార్ నాయక్, శంకర్‌నాయక్‌లు నిర్మించారు. గుడి గోపురాలు, షైమరిపించే బృందావనం సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. ఇప్పటికే హైదరాబాద్‌తో పాటు జిల్లాలోని నలుమూలల నుంచి అనేక మంది భూకైలాస్ తరలి వస్తున్నారు. ఈనెల 24వ తేదీన జరిగే మహాశివరాత్రికి ఇక్కడ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. గత నెలరోజులుగా ఆలయ ప్రాంగణంలో వాసుపవార్ నాయక్ అక్కడే ఉంటూ నూతనంగా 18శక్తి పీఠాలు, నవగ్రహాల ప్రతిష్ఠాపన, శనైశ్చర, రేణుకా ఎల్లమ్మ విగ్రహాలు, కోనేరులో బుద్ధుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. శివరాత్రిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. ఈనెల 24న గణపతిపూజ, 25న గౌరిపూజ, గంగపూజ, యాగశాల ప్రవేశం, మంటపారాధన, ధ్వజారోహణం, అగ్నిప్రజ్వలన, గణపతిహోమం, 26న ఉదయం ద్వాదశ జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, భవానీమాత ఆలయంలో కుంకుమార్చన, రుద్రహోమం, పల్లకీసేవ, బోనాలు, అగ్నిగుండం, అభిషేకం, 27న ఆలయ ప్రాంగణంలో దేవతామూర్తులతో పల్లకీసేవ, శివపార్వతుల కల్యాణం, పూర్ణాహుతి, తీర్థప్రసాదాల పంపిణీ, ముగింపు కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారికి నైవేద్యాలు, తీర్థ ప్రసాదాలతో అన్నదానం నర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు వాసుపవార్ నాయక్ తెలిపారు.


ఆలయ ఆవరణలో శక్తిపీఠాలు


అంతారం తండాలోని భూకైలాస్ దేవాలయం

ఒకేచోట జ్యోతిర్లింగాలు

దేశంలో అత్యంత పవిత్రమైన ద్వాదశ జ్యోతిర్లింగాలు భూకైలాస్‌లో దర్శనమిస్తాయి. సొరంగ మార్గం ద్వారా నీటిలో ముందుకు సాగుతూ ఒక్కో లింగాన్ని దర్శించుకునేలా వీలు కల్పించారు. నడుము వరకు ఉన్న నీటి మట్టంలో ద్వాదశ జ్యోతిర్లింగాలను దర్శించుకోవడం మధురానుభూతినిస్తుందని ఇక్కడికి వచ్చే భక్తులు పేర్కొంటున్నారు.

65అడుగుల శివుడి విగ్రహం

భూకైలాస్ ఆలయానికి 65అడుగుల శివుని విగ్రహం తలమానీకమైంది. కళాకారులు ఎంతో శ్రమించి భారీఎత్తున శివుని విగ్రహాన్ని నిర్మించారు. భూకైలాస్‌కు వచ్చే భక్తులు భారీ శివుడి విగ్రహాన్ని చూసి ఆశ్చర్యపోతున్నారు. అదేవిధంగా సాధారణంగా ఏదైనా ఆలయంలో ఒక దేవతామూర్తిని దర్శించుకునేందుకు వీలుంటుంది. కానీ భూకైలాస్‌లో అలా కాదు. హిందువులు పూజించే దేవుళ్లను ఇక్కడ ప్రతిష్ఠించారు. తదితర దేవతా మూర్తులను దర్శించుకోవచ్చు. అదేవిధంగా మరో విశిష్టత మండే అగ్నిగుండం. అంబా భవానీ, సేవాలాల్ దేవాలయం ముందు ఈ అగ్నిగుండాన్ని ఏర్పాటు చేశారు. ఆలయం నిర్మించినప్పటి నుంచి నేటి వరకు నిరంతరంగా అగ్నిగుండం వెలుగుతూనే ఉంటుంది.

శనైశ్చర, రేణుకా ఎల్లమ్మ, బుద్ధ విగ్రహాల ప్రతిష్ఠాపన

ఆలయంలో నూతనంగా 18శక్తి పీఠాలతోపాటు నవగ్రహాలు, శనైశ్చరుడు, రేణుకా ఎల్లమ్మ దేవతా విగ్రహం ముందు పాదాలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా అమ్మవారి విగ్రహం ఎదుట మూడు త్రిశూలాలు ఏర్పాటు చేశారు. వాటికి కోరిక కోరుకుని గాజు వేస్తే, అట్టి గాజు త్రిశూలానికి పడితే కోరిన కోరిక తీరుతుందని భక్తులు నమ్ముతారు. భూకైలాస్ దర్శించుకుని వచ్చే భక్తులకు నిత్యం అన్నదానం నిర్వహిస్తున్నారు. ఆలయానికి వచ్చే ప్రతిభక్తులు ఇక్కడ భోజనం చేస్తారు.

ఏర్పాట్లు పూర్తి



అంతారం భూకైలాస్‌లో ప్రతీ ఏడాది మహాశివరాత్రికి నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఈ ఏడాది కూడా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఆలయంలో కొత్తగా చాలా దేవతల విగ్రహాలను ఏర్పాటు చేశాం. మహా శివరాత్రి సందర్భంగా నాలుగు రోజులపాటు వివిధ పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. శివుడి దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు కూడా ఏర్పాటు చేశాం. ఈసారి భక్తులు పెద్దఎత్తున బ్రహ్మోత్సవాల్లో భక్తులు పాల్గొనే అవకాశం ఉంది.

వాసుపవార్ నాయక్, భూకైలాస్ వ్యవస్థాపకులు

ప్రశాంతంగా గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

కులకచర్ల, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బండవెల్కిచర్ల గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 5వ తరగతిలో ప్రవేశానికి 260 మంది విద్యార్థులకు 257 మంది పరీక్షలు రాసినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. హాల్‌టికెట్‌లో పేరు తప్పుగా రావడంతో ఓ విద్యార్థిని పరీక్షకు అనుమతించలేదు. మండలంలోని తుర్క ఎన్కెపల్లికి చెందిన విద్యార్థి హాల్‌టికెట్‌లో మంగలి ఈశ్వర్ తండ్రి బ్యాగరి శ్రీనివాస్‌గా ఉంది. బోనోఫైడ్‌లో బ్యాగరి గణేశ్ తండ్రి పేరు బ్యాగరి శ్రీనివాస్‌గా ఉంది. హాల్‌టికెట్‌లో పేరు, కులం తప్పుగా నమోదైందని విద్యార్థి పరీక్షకు అనుమతించకుండా తల్లిదండ్రులతో ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి మాట్లాడి పంపించారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం



(ఐదో పేజీ తరువాయి)

పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఆరు రోజులకు సరిపడా లడ్డూ, వడ, వంటి ప్రసాదాలు తయారు చేసి నిల్వ చేశారు. మొదటి రోజు మాఘ బహుళ ఏకాదశి సోమవారం రోజున ఉదయం విఘ్నేశ్వరుని పూజతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, పుణ్యాహవాచనము, రుత్విక్ వరణము, అఖండ జ్యోతి ప్రతిష్ఠాపన, అగ్ని ప్రతిష్ఠాపన. భేరిపూజ, ధ్వజారోహణ, ద్వాత్రింశతి రాగాలాపన, హారతి, మంత్రపుష్పం, పరాకస్తవం, తీర్థ ప్రసాదం వినియోగము, సాయకాలం శివదుర్గ సమేత రా మలింగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను గుట్ట నుంచి కీసర బయలుదేరడం.

రేపు స్వామివారి కల్యాణోత్సవం

రెండో రోజు మాఘ బహుళ ద్వాదశి మంగళవారం రోజున రుద్రస్వాహాకార హోమము, జ్వాలార్చన, హారతి, మంత్రపుష్పం, పరాకస్తం, తీర్థ ప్రసాద వినియోగం, ఉత్సవ మూర్తులు కీసర గ్రామం నుంచి పల్లకీ సేవలో నడకదారిన కీసరగుట్ట చేరుకోవడం, అనంతరం శ్రవణ నక్షత్ర యుక్త తుల లగ్నమందు శ్రీ భవానీ శివదుర్గ సమేత శ్రీరామలింగేశ్వ స్వామి కల్యాణం నిర్వహించనున్నారు.

ఓయో హోటల్‌ను వెంటనే తొలగించాలి


ఓయో హోటల్ వద్ద ఆందోళన చేస్తున్న నాగారం మున్సిపాలిటీ షిర్డీ సాయినగర్ కాలనీ వాసులు

కీసర రూరల్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి) : అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన ఓయో హోటల్‌ను వెంటనే తొలగించాలని నాగారం మున్సిపాలిటీ రాంపల్లిలోని షిర్డీ సాయినగర్ కాలనీ వాసులు డిమాండ్ చేసారు. ఆదివారం స్థానికులు రాంపల్లిలోని ఓయో హోటల్ వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంపల్లిలోని షిర్డీ సాయినగర్ కాలనీకి వెళ్లే దారిలో కొందరు ఓ భవంతిని కొందరు అద్దెకు తీసుకుని ఓయో హోటల్‌ను ఏర్పాటు చేసారని తెలిపారు. అక్కడ జరుగుతున్న కార్యకలాపాలతో స్థానికులు అసౌకర్యాలనికి గురౌతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగిస్తున్న ఓయో హోటల్‌ను వెంటనే తొలగించాలని కోరుతూ మున్సిపల్ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో షిర్డీ సాయి కాలనీ అసోయిసేషన్ అధ్యక్షుడు నరేష్‌కుమార్, కాలనీ వాసులు జగన్‌రెడ్డి, గొంగల్ల కృష్ణ, చంద్రశేఖర్, జయపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, సాయికుమార్, వెంకన్న, వెంకటేష్, దేవేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్


సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

దోమ, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అయినాపూర్ గ్రామానికి చెందిన ఈడిగి రాంచంద్రయ్యగౌడ్ నెల రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2లక్షల 50వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును కుటుంబసభ్యుడు జనార్దన్‌గౌడ్‌కు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులుగౌడ్, భాస్కర్ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టు టు ఫ్యూచర్‌సిటీకి మెట్రో

సర్వే పనులను పరిశీలించిన హైదరాబాద్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి


కొంగరకలాన్‌లో సర్వే పనులు పరిశీలిస్తున్న అధికారులు

రంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో రైల్ సంస్థ హెచ్ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రో రైల్ విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఫ్యూచర్ సిటీకి అనువుగా గ్రీన్ కారిడార్‌లను అభివృద్ధి చేసి, అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి త్వరితగతిన సులభంగా ఫ్యూచర్ సిటీకి చేరుకునేలా కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఎయిర్‌పోర్టు నుంచి మీర్‌ఖాన్‌పేట్‌లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారు కోసం జరుగుతున్న సర్వే పనులను హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్‌సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలో మీటర్లు ఉంటుంది. ఇది ఎయిర్‌పోర్టు టెర్మినల్ నుంచి మొదలై, కొత్తగా ఏర్పాటు కానున్న మెట్రో రైల్ డిపో పక్క నుంచి ఎయిర్‌పోర్టు సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్‌పల్లి రోడ్డు గుండా 5కిలో మీటర్లు ముందుకు సాగుతుంది. అక్కడ నుంచి పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్‌కి చేరుతుంది. బహదూర్‌గూడలో ఉన్న దాదాపు వేయి నుంచి 1500 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడేలా బహదూర్‌గూడ, పెద్దగోల్కొండలో రెండు మెట్రోస్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని ఎన్వీఎస్‌రెడ్డి తెలిపారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుంచి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల ఎగ్జిట్ వరకు దాదాపు 14 కిలో మీటర్ల పొడవున ఈ మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్ మెట్రో మార్గంగా ఓఆర్ఆర్‌లో మెట్రో రైల్‌కి కేటాయించిన భాగంలో తక్కువ ఎత్తులో నిర్మిస్తామన్నారు. రావిర్యాల ఎగ్జిట్ నుంచి ఇప్పటికే నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు దాదాపు 22 కిలో మీటర్లు కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పజాగూడ, మీర్‌ఖాన్‌పేట్ వరకు హెచ్ఎండీఏ 100మీటరు వెడల్పున నిర్మించే గ్రీన్ ఫీల్డ్ రహదారి మధ్యలో 22 మీటర్లు మెట్రోకి కేటాయించారు. ఈ కేటాయించిన రోడ్డు మధ్య స్థలంలో మెట్రో రైల్ కారిడార్ ఎట్‌గ్రేడ్ మెట్రోగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

- అధికారుల జేబులు నింపుతున్న సీసీరోడ్డు పనులు
- పర్సేంటేజీ ఇస్తేనే ఎంబీ రికార్డు
- రూ.5లక్షల పనికి రూ.35నుంచి రూ.40వేలు వసూళ్లు
- నాసిరకం రోడ్లతో ప్రజాధనం వృథా

నాణ్యతకు తిలోదకాలు!

ధారూరు, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మించిన, నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులు నాసిరకరంగా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సిమెంట్ రోడ్డు పనులను ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షించ కుండా కాసులకు కక్కుర్తి పడి రోడ్డు నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్డు నాణ్యతను తనిఖీలు చేయకుండానే కొలతలు తీసుకుని కార్యాలయంలో కూర్చొని ఎంబీ రికార్డులు చేస్తున్నట్లు సమాచారం. మండలంలోని వివిధ గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కోట్లాది రూపాయలు మంజూరయ్యాయి. కాగా గ్రామాల్లో చోటామోటా రాజకీయ నాయకులే ఈ సిమెంట్ రోడ్డు పనులను చేపట్టి అడ్డదిడ్డంగా చేస్తున్నారనే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కంకర, ఇసుక, సిమెంట్‌ను తగు పరిమాణంలో కలపని మెటీరియల్‌తోనే సిమెంట్‌రోడ్లు వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో నాసిరకం డస్టును, ఇసుకను వినియోగించి సిమెంట్ రోడ్లు వేస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఈ సిమెంట్ రోడ్లు కొన్నాళ్లకే దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై నాణ్యతలేని పనులు చేయడం వల్ల ప్రజాధనం వృథా అవుతుందని వాపోతున్నారు. ఈ పనులను తనిఖీలు చేసి ఎంబీ రికార్డు చేయాల్సిన ఇంజనీరింగ్ అధికారులు పర్సేంటేజీలు తీసుకుని రోడ్ల నాణ్యతను తనిఖీలు చేయకుండానే బిల్లుల మంజూరుకు ఎంబీ రికార్డులు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.


ధారూరులో నాసిరకంగా వేసిన సీసీరోడ్డు

పనులు ఎలా ఉన్నా చేతులు తడిపాల్సిందే

సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా నిర్మించినా, నాసిరకంగా నిర్మించినా ఎంబీ రికార్డు చేయడానికి ఇంజనీరింగ్ అధికారులు పర్సేంటేజీలు వసూలు చేస్తున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. వికారాబాద్‌లోని ఇంజనీర్ కార్యాలయంలో టేబుళ్ల వారీగా పర్సేంటేజీలు సమర్పిస్తేనే ఎంబీ రికార్డుల పని సాఫీగా సాగుతున్నాయని కాంట్రాక్టర్ల మధ్య చర్చ సాగుతున్నది. పర్సంటేజీలు ఇవ్వని వారి ఎంబీ రికార్డులు చేయడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అటెండర్ నుంచి పైస్థాయి అధికారి వరకు పర్సేంటేజీల పంపకాలు జరిగితేనే ఎంబీ రికార్డుల చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రూ.5లక్షల కాంట్రాక్టు పనికి రూ.35నుంచి రూ.40వేల వరకు పర్సేంటేజీలను ఇంజనీరింగ్ కార్యాలయంలో టేబుళ్ల వారీగా పర్సేంటేజీలు వసూళ్లు చేస్తున్నారనే చర్చ నడుస్తోంది. వికారాబాద్‌లోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలోనే అధికారులు బహిరంగంగానే పర్సేంటేజీలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పర్సేంటేజీలు ముట్టచెబితే చాలు ఓఉన్నతాధికారి హోటళ్లలో, రోడ్డుపై, ఎక్కడంటే అక్కడ ఎంబీ రికార్డులపై సంతకాలు చేసి ఇస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామాల అభివృద్ధికి మంజూరైన సిమెంట్ రోడ్డు పనులు అధికారులకు కాసులు రాలుస్తున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం


పనులు ప్రారంభిస్తున్న మాజీ ఎంపీటీసీ, ఏఎంసీ సభ్యులు

బషీరాబాద్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దామర్‌చెడ్ గ్రామంలో రూ.8లక్షల ఉపాధిహామీ నిధులతో చేపడుతున్న సీసీరోడ్డు పనులు ఆదివారం ప్రారంభించారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సహకారంతో నిధులు మంజూరైనట్లు మాజీ ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, ఏఎంసీ సభ్యులు కొవ్వూరు నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తుల్జాభవనీ ఆలయం పూజారి బోయశ్రీనివాస్, స్థానిక పెద్దలు సురేష్‌గౌడ్, జగదీష్, చంద్‌పాషా, ఫాయాజ్, సాయిలు, బాబు తదితరులు పలువురు పాల్గొన్నారు.

దోమ: మండలంలోని మోత్కూర్ గ్రామంలో 150 మీటర్ల మేర సీసీరోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు కొత్తపేట ఆనంద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగల సాయన్న, స్వామివివేకానంద, అంబేడ్కర్ విగ్రహాల పక్క ఉంచి పాత గ్రామ పంచాయతీ వరకు ఈ రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పరిగి: ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి సహకారంతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని రంగంపల్లి గ్రామ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వీరారెడ్డి, రాజులు అన్నారు. రూ.5లక్షల నిధులతో ఆదివారం సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.

యువత అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి


నివాళులర్పిస్తున్న ప్రబుద్ధ భారత్ ప్రతినిధులు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): యువత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని యువజన కాంగ్రెస్ నాయకుడు లవంగ్ రాకేష్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ప్రబుద్ధ భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్‌కు నివాళి కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక ఎదులాబాద్ రోడ్డులోగల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీసాల అరుణ్‌కుమార్, గణేష్, రాందాస్, నర్సింగరావు, మహేష్, ఆనంద్, వికాస్, సచిన్, విష్ణు, మధు తదితరులు పాల్గొన్నారు.

పాంబండ ఆలయం ముస్తాబు



కులకచర్ల, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బండ వెల్కిచర్ల పాంబండ శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఆలయంలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కోట్ల మైపాల్‌రెడ్డి, ఈవో బాలనర్సయ్య తెలిపారు. 26న శివరాత్రి సందర్భంగా శ్రీ రామలింగేశ్వరస్వామి దర్శనం కోసం, రాత్రి జాగారానికి వచ్చే భక్తులకు తగిన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. త్వరలో జరిగే ఉగాది 10రోజుల జాతర ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఈశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

తాండూరు: తాండూరు పట్టణం చించోళి రోడ్డులోని బసవేశ్వర నగర్‌లో వెలిసిన చెరువెంటి ఈశ్వరాలయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం చేశారు. ఆలయ అర్చకులు ప్రత్యేకంగా శివుడిని అలంకరించడంతో పాటు పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటీ అధ్యక్షులు వాలి శాంతుకుమార్, కార్యదర్శి జొన్నల బస్వరాజ్ ల ఆధ్వర్యంలో వేడుకలు కొనసాగాయి.

నేటి నుంచి అన్నదానం

కీసర, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): నాగారం మున్సిపల్ పరిధిలోని కరీంగూడలోని ఓమౌజయాః శ్రీ భవతి క్షేత్రంలో మూడు రోజుల పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా నేడు, రేపు ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటల వరకు, 26వ తేదీన 24 గంటలు అన్నదానం చేయనున్నట్లు క్షేత్ర నిర్వాహకులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పరిగి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): పరిగి, రంగంపల్లి సబ్‌స్టేషన్‌ల పరిధిలోని సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ ఆర్.హరికృష్ణ తెలిపారు. పరిగి మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

చిగురిస్తున్న ఆశలు!

(5వ పేజీ తరువాయి)

సంవత్సరం పూర్తయినా దీనిపై ఎలాంటి నిర్ణయం రాలేదని ఆవేదన చెందారు. ఎట్టకేలకు ప్రభుత్వం ప్లాట్ల రిజిస్ట్రేషన్‌కు అనుమతినివ్వడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌కు రాయితీ

ఆమోదం పొందని, చట్ట విరుద్ధమైన లేఅవుట్స్‌ను నిబంధనల మేరకు క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం రాయితీని ప్రకటించింది. ఫీజు చెల్లింపులో 25శాతం రాయితీతో పాటు దరఖాస్తుదారుడికి 10 రోజుల గడువు ఇస్తూ వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. ఎల్-2 దరఖాస్తులను మార్చి 20లోపు పూర్తి చేయాలని అధికారులకు డెడ్‌లైన్‌ను విధించారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ 1 దరఖాస్తులను ఈ నెల 24వ తేదీలోపు పరిష్కరించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ వెసులుబాటుతో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల ప్రక్రియ వేగం పుంజుకునే అవకాశం ఉంది. వికారాబాద్ జిల్లాలో 20,909 దరఖాస్తులు రాగా అందులో క్షేత్ర స్థాయి పరిశీలన(ఎల్1) 10,089 దరఖాస్తులు పూర్తి కాగా, 275 దరఖాస్తులకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు(ఎల్-2) క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంది.

మేడ్చల్‌లో నత్తనడకన సాగుతున్న ప్రక్రియ

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఎల్‌ఆర్‌ఎస్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకుని దరఖాస్తుల పరిశీలన చేపట్టాలని, వీలైనంత త్వరగా వాటికి ఆమోదం తెలిపి ప్రజలకు విముక్తి కల్పించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. 2020 ఆగస్టు, సెప్టెంబరులోపు స్వీకరించిన దరఖాస్తులు వివిధ కారణాలతో పథకం అమలు నిలిచిపోవడంతో పరిష్కారానికి నోచుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ ఏడాది జనవరిలో ఎల్‌ఆర్‌ఎస్‌ను తిరిగి ప్రారంభించింది. 2020 ఆగస్టు 26కు ముందు రిజిస్టర్ చేసిన అనుమతి లేని, చట్టవిరుద్ధమైన లేఅవుట్లు, ప్లాట్లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని పేర్కొంది. జిల్లా వ్యాప్తంగా 1.73 లక్షల దరఖాస్తులు ఎల్‌ఆర్‌ఎస్ కింద వచ్చాయి. 13 మున్సిపాలిటీలు, గ్రామాల్లో అధికారులు దరఖాస్తుల పరిశీలనకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం 40 బృందాలను ఏర్పాటు చేశారు. దాదాపు 20 వేలకు పైగా దరఖాస్తులు తిరస్కారానికి గురయ్యాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఎల్‌ఆర్‌ఎస్ ఇక్కట్లు తొలగనున్నాయి.

ఆటోమేటెడ్‌గా ఫీజు ఖరారు

ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు ఆటోమేటెడ్‌గా ఖరారుకానుంది. చెరువుల ఎఫ్‌టీఎల్‌కు 200మీ. పరిధిలోని, ప్రభుత్వ భూములకు ఆనుకోని ఉన్న సర్వే నంబర్లు మినహా మిగతా సర్వేనంబర్లలోని ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేశారు. సర్వేనంబర్ల జాబితాను మున్సిపాలిటీల వారీగా సీజీజీకి పంపిల్సి ఉంది.

వేసవిలో నీటి సమస్య లేకుండా చూస్తా


డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు కృష్ణా నీటిని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): వేసవి దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా కృషిచేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి తెలిపారు. ప్రతాప్‌సింగారం డబుల్‌బెడ్ రూం ఇళ్లకు ఆదివారం ఆయన కృష్ణానీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నత్తి కృష్ణ, బద్దం కుమార్, ఆబేదా బేగం, చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగుట్ట వద్ద ఆదివారం మేడ్చల్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్ల విద్యార్థుల 2025 స్పోర్ట్స్ మీట్‌ను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆటలకు కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో జంగయ్య, అంజనేయులు. నాగరాజు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

తాండూరు, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణం ఇందిరా చౌక్‌లో జమైత్ ఉమ్లా ఫౌండేషన్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆదివారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రారంభించారు. చల్లనినీటిని ప్రజలకు ఎండ కాలంలో అందజేసేందుకు ముందుకు వచ్చిన ఫౌండేషన్ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రవూఫ్, మాజీ కౌన్సిలర్ వెంకన్న గౌడ్, పట్లోళ్ల నర్సింహులు, శోభారాణి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


పరిగి: సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

పరిగి, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): పరిగి మునిసిపల్ పరిధిలోని జడ్పీహెచ్‌ఎస్ నెం.01 పాఠశాలలో 1994-95 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఒకే చోట చేరారు. పరిగి శివారులోని ఓ ఫామ్‌హౌజ్ అందుకు వేదికైంది. మూడు దశాబ్దాల తర్వాత ఒక చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. క్లాస్‌మెట్స్‌లోని కొందరు మృతి చెందినవారికి సంతాప సూచికగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు శ్రీనివాస్, రాజేందర్ గౌడ్, ఇబ్రహింఖాన్, జాక శ్రీశైలం, గులాం తదితరుల పాల్గొన్నారు.


తాండూరు రూరల్: సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు

తాండూరు రూరల్: పెద్దేముల్‌కు చెందిన 2003-2004 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం తాండూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో కలుసుకున్నారు. అలనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. తాము చదువుకునే రోజుల్లో చేసిన అల్లరిని, ఇతర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆటపాటలు, పలు పోటీలతో ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అలనాటి ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి, విజయలక్ష్మి, విద్యావతి, యశోధర, రవీందర్ రెడ్డిలతో పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన


పల్లెగడ్డ మైసమ్మకు పూజల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ అంజనేయులు

కులకచర్ల, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): పటేల్ చెరువు తండా పల్లెగడ్డ మైసమ్మ ఆలయం ఎదుట ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు శ్రీనివాస్‌నాయక్‌ను ఈ సందర్భంగా సన్మానించారు.

ఇళ్లు కట్టుకునే వరకూ ఉద్యమిస్తాం


మాట్లాడుతున్న న్యాయవాది జుబేర్ అక్రం

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): సొంత ప్లాట్లను న్యాయపరంగా సొంతం చేసుకొని ఇల్లు కట్టుకునే వరకు ఉద్యమిస్తామని ఏకశీలనగర్ ప్లాట్ల ఓనర్స్ అసోసియేషన్ తరుపు న్యాయవాది జుబేర్ అక్రం తెలిపారు. కొర్రెముల ఏకశీలనగర్‌లో ఆదివారం నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పైసాపైసా కూడబెట్టి 1985లో చేసి ఏకశీలనగర్ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేస్తే బిల్డర్ వెంకటేష్ తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఒకసారి వెంచర్ అయిన తరువాత పట్టాదారు పాసుపుస్తకాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. అధికారులను మేనేజ్ చేస్తూ తమపై కేసు పెడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో అసోసియోషన్ అధ్యక్షుడు మణిక్యాల్‌రావు, ముత్తారెడ్డి, శివారెడ్డి, రఘోత్తం రెడ్డి, ప్రభాకర్‌చారి, నర్సింగ్‌రావు, వివిధ జిల్లాల నుంచి ప్లాట్ల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత ప్రచారం

మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి) మహాశివరాత్రిని పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం-ప్రభోధ కమిటీ హైదరాబాద్ సభ్యులు ఆదివారం భగవద్గీత, అనుబంధ గ్రంథాల పట్ల మేడ్చల్ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు పట్టణంలోని పలు కాలనీలతో పాటు ప్రధాన మార్కెట్‌లోని దుకాణాల వద్దకు చేరుకుని భగవద్గీత ప్రత్యేకతల గురించి ప్రజలకు వివరించారు. ఆసక్తిగల భక్తులకు భగవద్గీతతో పాటు దాని అనుబంధ గ్రంథాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సీహెచ్ గిరి, సభ్యులు అంజి, సాయి, మధు, లజై, హరి, నాగమణి, చిత్రభాను, ప్రియ, శారద తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ పెద్ద చెరువు వద్ద శ్రమదానం



మేడ్చల్ టౌన్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): సంత్ నిహారి బాబా జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆయన శిష్యులు శ్రమదానం చేశారు. మేడ్చల్ పెద్దచెరువు పరిసరాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు.

నేడు చలో కలెక్టరేట్

తాండూరు, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన నిర్వాహణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నేడు (సోమవారం) చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అప్పులు చేసి వంటలు వండి విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నామని వాపోయారు. కలెక్టరేట్ ఎదుట నిర్వహించే నిరసన ధర్నాకు కార్మికులు తరలిరావాలని కోరారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): కొడంగల్‌లో నేడు (సోమవారం) ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆప్తాల్మిక్ అధికారి హరినాథ్ నెహ్రూ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ, లయన్స్ క్లబ్ కొడంగల్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కంటివైద్య శిబిరం నిర్వహిస్తారని తెలిపారు.

క్రైం కార్నర్

హెల్మెట్ ధరించక అనంత లోకాలకు!

- స్కూటీని ఢీకొన్న లారీ.. యువకుడి మృతి

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 23(ఆంధ్రజ్యోతి): హెల్మెట్ ధరించి బైక్ నడపాలని పోలీసులు చెబుతున్నా యువత పెడచెవిన పెట్టి ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా హెల్మెంట్ ధరించలేక ఓ యువకుడు తిరిగి రాని లోకానికి వెళ్లిపోయాడు. స్కూటీని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఈ ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ పందిరి పరశురాం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రీ-భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జమిలాపేట్‌కు చెందిన మడిపడిగే ఆంజనేయులు కుమారుడు మడిపడిగే జశ్వంత్(18) ఇంటర్ పూర్తిచేసి ప్రైవేట్ పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం జమిలాపేట్ నుంచి ఘట్‌కేసర్ వస్తుండగా మార్గమధ్యలో ఆగస్త్య ఫామ్‌హౌజ్ వద్ద లారీ స్కూటీని ఢీకొట్టింది. ఈప్రమాదంలో జశ్వంత్ తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. స్థానికులు గమనించి అతడికి సీపీఆర్ చేసినా ఫలితం లేకుండాపోయింది. విషయం తెలుసుకున్న పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని లారీని పోలీస్‌స్టేషన్‌ను తరలించారు. విషయం తెలుసుకున్న యువకుడి తల్లిదండ్రులు బోరున విలపించారు. హెల్మెంట్ ఉంటే ప్రాణాలు దక్కేవని వాపోయారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కులకచర్ల, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై అన్వేష్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 16న చౌడాపూర్ దారిలో పచావుకుంట తండా సమీపంలో ఎదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్నాయి. దీంతో చౌదరిగూడెం మండలం గాలిగూడెంకు చెందిన త్రయ్య (43)తకు తీవ్ర గాయాలు కావడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్వేష్‌రెడ్డి తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తాండూరు రూరల్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ఉరేసుకుని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన తాండూరు మండలంలో చోటుచేసుకుంది. కరన్‌కోట్ ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కరన్‌కోట్ గ్రామానికి చెందిన గోరేసాబ్(30) తండ్రి హుస్సేన్‌సాబ్‌కు పెద్దల ఆస్తి పంచి ఇవ్వాలని గొడవ చేసేవాడు. తండ్రి ఏదైనా పనిచేసుకోవాలని మందలించేవాడు. ఈ క్రమంలో పాలిషింగ్ మిషన్‌కు వెళ్లి పనిఅడిగాడు. అయితే గోరేసాబ్ ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో దూలానికి ఉరేసుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించగా, వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య ఫరిదాబేగం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.

ఎర్రమట్టి అక్రమ రవాణాపై టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు


మోమిన్‌పేట్: జేసీబీని సీజ్ చేసిన పోలీసులు

మోమిన్‌పేట్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మోమిన్‌పేట్, నవాబుపేట పోలీస్‌స్టేషన్ పరిధిల్లో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, మూడు టిప్పర్, రెండు జేసీబీలను సీజ్‌చేసి కేసులు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్ తెలిపారు. మండలంలోని దేవరంపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నారనే సమాచారంతో ఆదివారం రాత్రి దాడులు నిర్వహించగా మూడు ట్రాక్టర్లు, ఒక జేసీబీని సీజ్‌చేసి మోమిన్‌పేట్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా నవాబుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆర్కతల గ్రామ శివారులో అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్న టిప్పర్ లారీలు, జేసీబీని సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పరిగి: అటవీ ప్రాంతంలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న జేసీబీని ఫారెస్ట్ అధికారులు సీజ్ చేశారు. మండలంలోని నజీరాబాద్‌తండా శివారులోని అటవీభూమిలో జేసీబీతో అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీసీ శ్మశాన వాటికలో రోడ్డు నిర్మాణం


శ్మశాన వాటికలో రోడ్డు వేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మర్పల్లి, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): బీసీ శ్మశాన వాటికకు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ స్వచ్ఛందంగా రోడ్డు వేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు రాములుయాదవ్, నాగేశ్ తెలిపారు. మండల కేంద్రంలోని బీసీ శ్మశాన వాటికలో ఆదివారం రోడ్డు కోసం స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా తన సొంత నిధులతో రోడ్డు వేయిస్తున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం నుంచి మంజూరైన తాగునీటి బోరు, పైపులైన్‌ను వేయించామని తెలిపారు. బీసీ, ఓసీ శ్మశాన వాటికల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పరిష్కరించేందుకు స్పీకర్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్, నాయకులు రాచన్న, మల్లేశ్, రాములు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జైభీమ్ యువశక్తి యువజన సంఘం నూతన కమిటీ


ఎన్నికైన జైభీమ్ యువశక్తి యువజన సంఘం నూతన కమిటీ

కులకచర్ల, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుసుమ సముద్రం గ్రామంలో జైభీమ్ యువశక్తి యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గజ్జి ప్రేమ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా కేశవులు, రవి, ప్రధాన కార్యదర్శిగా పుర్ర రాజు, కార్యదర్శులుగా కాలయ్య, మహేందర్, కోశాధికారులుగా సందీప్, జోసెఫ్, ప్రచార కార్యదర్శులుగా గోవర్ధన్, రమేశ్, కార్యవర్గ సభ్యులుగా వెంకటయ్య, బాల్‌రాజ్, కృష్ణ, నర్సింహులును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.